మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

మంగళవారం 1 ఏప్రిల్ 2025 పేజీలు 8


### కలెక్టర్ సారు మూగజీవాలకు
# నీటి వసతిని కల్పించండి..

- వనపర్తి ఫారెస్ట్‌లో మూగజీవాల కన్నీటి రోదన....
- ఫారెస్ట్ లో చెత్తతో దర్శనమిస్తున్న నీటి తొట్లు..!
- ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్న ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యం
- అటవీ శాఖ కార్యాలయంలో ఏమి జరుగుతుందో... అంతా ప్రశ్నార్ధకమే..?
- త్రాగునీరు లేక మృత్యువాత పడుతున్న జాతీయ పక్షులు... మూగజీవాలు...!

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా అటవీ శాఖలో ఏమి జరుగుతుందో ఎవరికి అంతు చిక్కడం లేదు... అటవీశాఖ సిబ్బంది పనితీరు అంతా ప్రశ్నార్ధకంగ నే మారినట్లు ఆరోపణలు వస్తున్నాయి.. వేసవి సమీపించి సుమారుగా రెండు నెలలు కావస్తున్న మూగజీవాల కోసం ఫారెస్ట్ అధికారులు ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదు.. అడవి జంతువులు మూగజీవాల సంరక్షణ కోసం అటవీశాఖ ఆధ్వర్యంలో తాగు నీటి వసతిని ఏర్పాటు చేయాలి. కానీ తాగునీరు లేకపోవడంతో ఓ పక్క మూగజీవాలు ఫారెస్ట్ దాటి రోడ్లపైకి వచ్చి మృత్యువాత పడుతున్నాయి. వనపర్తి ఫారెస్ట్ లో జింకలు జాతీయ పక్షి నెమలి లు కోతులు ఇతర అటవీ జంతువులు ఎక్కువగానే ఉంటాయి. ఓ పక్క ఎండాకాలం కావడంతో తిండి లేక కనీసం తాగునీరు లేకపోవడంతో మూగజీవాలు అల్లాడుతున్నాయి. ఫారెస్ట్ లో గతంలో అటవీశాఖ అధికారులు మూగజీవాల కోసం నీటితోట్లను ఏర్పాటు చేశారు. కానీ గత రెండు మాసాల నుండి వాటిలో నీరు పోయకపోవడంతో నీటితోట్లు చెత్తతో దర్శనమిసు_న్నాయి ఫారెస్ట్‌లో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల పేరుతో అక్రమాలు జరుగుతు న్నాయని కొందరు కట్టె కోత మిషన్ల యజమానులు ఫారెస్ట్ శాఖలో

2లో







# అందరికీ సకల శుభాలు కలగాలి
### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** అల్లా దీవెనలతో అందరికీ సకల శుభాలు కలగాలని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రంజాన్ పండుగ ను పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని ఈద్గా దగ్గర ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్లిం సోదరులను కలిసి వారికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, ధార్మిక చింతన కలయికనే రంజాన్ మాసం విశిష్టత అని , మనిషిలోని చెడు

మిగతా 2లో

### రాజీవ్ యువ వికాసం పథకానికి వీలైనంత
# ఎక్కువ మంది అర్హులు దరఖాస్తులు చేసుకోవాలి
### - జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల మేజర్ న్యూస్:** రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 5, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకానికి వీలైనంత ఎక్కువ మంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గ్రామీణ స్థాయిలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎక్కువ మంది దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# వివాహితపై సామూహిక అత్యాచారం

### - దైవదర్శనానికి వచ్చిన వివాహిత పై 7 మంది లైంగిక దాడి
### - జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్



**ఊర్కొండ, మేజర్ న్యూస్:** దైవదర్శనానికి వచ్చిన వివాహిత పై ఏడు మంది గ్యాంగ్ రేప్ చేసిన సంఘటన స్థలాన్ని సోమవారం ఎస్పీ వైభవ్ గైక్వాడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లా ఊర్కొండ మండలం ఊర్కొండపేట ఆంజనేయ స్వామి ఆలయం దగ్గరికి శనివారం దైవదర్శనానికి వచ్చిన వివాహిత (32)పై సామూహిక అత్యాచారం జరిగిందని ఏకంగా ఒకే మహిళపై ఏడు మంది లైంగిక దాడి చేసి ఆభరణాలు కూడా లాక్కోవడం జరిగిందని అన్నారు. దైవ దర్శనానికి వచ్చిన మహిళపై ఏడు మంది యువకులు దారుణానికి ఒడిగట్టారని అన్నారు. బంధువుతో కలిసి ఆంజనేయ స్వామి ఆలయం దగ్గరికి వివాహిత వచ్చింది. ఇది అదునుగా చూసుకున్న ఏడు మంది యువకులు వివాహితను పక్కనే గుట్టల ప్రాంతం లోకి లాక్కెళ్లి లైంగిక దాడి చేసి ఆమె

మిగతా 2లో

## నీటి వసతిని కల్పించండి..

(మొదటిపేజీ తరువాయి)

చక్రం తిప్పుతున్నట్లు తెలుస్తుంది. ప్రతి ఏటా జంతు సంరక్షణ కోసం ఉన్న చెట్లను నరికి వాటి స్థానంలో జంతువుల కోసం పండ్లు ఇచ్చే మొక్కలను నాటుతున్నట్లు చెబుతున్న అధికారులు పుష్ప సినిమా తరహా లో ఒకే వ్యక్తికి ఫారెస్ట్ లో నరికిన ఇక్కడి కల్పను తరలించేందుకు అనుమతులు ఇస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. జిల్లా కలెక్టర్ స్పందించి వనపర్తి ఫారెస్ట్ లో మూగజీవాల కోసం ఏర్పాటు చేసిన తొట్లల్లో కనీసం నీటిని అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఫారెస్ట్ లో ఉదయపు నడకకు వెళ్లే పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## అందరికీ సకల శుభాలు కలగాలి

(మొదటిపేజీ తరువాయి)



భావాన్ని, అధర్మాన్ని , ద్వేషాలను రూపుమాపే గొప్ప పండగ రంజాన్ అని ఆయన తెలిపారు. అల్లా చూపిన మార్గంలో నడవాలని అల్లా చల్లని దీవెనలు మనందరిపై ఉండాలని ఆయన మనస్ఫూర్తిగా కోరారు. రంజాన్ పండగ ఎంతో పవిత్రమైన పండగ అని మతసామరస్యానికి, సహృద్భావానికి, సర్వ మానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్ పండుగ అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, వినోద్ కుమార్, మిజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిథున్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, సిజె బెనహార్ , అవేజ్ , ఏర్పుల నాగరాజు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## వివాహితపై సామూహిక అత్యాచారం

(మొదటిపేజీ తరువాయి)

ఆభరణాలు లాక్కోవడం జరిగిందని బాధితురాలు ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. ఆమెతో వచ్చిన బంధువుపై కూడా దాడి చేశారు. ఇక ఈ సంఘటనపై బాధితురాలు నేరుగా ఊర్కొండ పోలీసులకు ఫిర్యాదు చేసిందని దీంతో రంగం లోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారని అన్నారు. ఈ కేసులో ఇప్పటికే ఏడు గురుని అదుపులోకి తీసుకొని విచారణ కూడా ప్రారంభించడం జరిగినదని నిదితులను దర్యాప్తు చేస్తున్నామని వారికి వైద్య పరీక్షలు నిర్వహిస్తునామని తెలిపారు. బాధితురాలికి వైద్య పరీక్షల నిమిత్తం తరలించడం జరిగిందని పేర్కొన్నారు. ఇక ఈ సంఘటనపై ఇంకా వివరాలు సేకరించి నిందితులను కఠినంగా శిక్షిపడే విధంగా చూస్తామని అన్నారు. వారి వెంట ఏఎస్పి రామేశ్వర్ రావు సిఐ నాగార్జున పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండల కేంద్రంలో రంజాన్ వేడుకలు నెల రోజులపాటు ఉపవాస దీక్షలతో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉపవాస దీక్షలు నిన్నటితో ముగిసాయి. నెలవంక కనిపించడంతో సోమవారం రోజు న పండుగను ముస్లిం సోదరులు ఆత్మీయులతో కలిసి ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలోమాజీ కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూలమల్ల శ్రవణ్ కుమార్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ, మండల సీనియర్ నాయకులు జగదీష్,వీరితోపాటు సీనియర్ నాయకులు గులాం మహమూద్ రహీం హకీమ్ రఫీక్ ,అమీర్,తౌఫిక్,శానవాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా బాలకృష్ణ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలో ని సుభాష్ నగర్ కాలనీకి చెందిన రాకేష్, రఘు సోదరులకు సంబంధించిన గానుగ నూనె షాప్ కంప్యూటర్ సర్వీసింగ్ సేల్స్ షాప్ లు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగింది. విషయం తెలుసుకున్న రైస్ మిల్లర్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు బీచనిబాలకృష్ణ తనవంతుగా 11 వేల రూపాయల ఆర్థిక సాయం ఆర్యవైశ్య మహాసభ నాయకులకు అందజేశారు. దాతలు స్పందించి బాధితునికి అండగా నిలిచి ఆదుకోవాలని బీచని బాలకృష్ణ కోరారు.

## మెరుగైన వైద్యం కోసం ఎల్ఓసి ని అందజేసిన చిన్నారెడ్డి



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్** : శ్రీరంగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కే రంగస్వామి అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. అతని కి మెరుగైన వైద్యం కోసం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రెండు లక్షల ఎల్ఓసి కాంగ్రెస్ నాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంచందర్, గ్రామ వైస్ ప్రెసిడెంట్ రామరాజు, మాజీ వార్డ్ మెంబర్ మద్దిలేటి కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ , వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం : అభిమన్యు రెడ్డి



**రాజాపూర్ మేజర్న్యూస్:** కుచ్చర్కల్ గ్రామంలో చాకలి సత్యమ్మ(75) అనారోగ్యంతో మరణించారు.మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000 రూ,ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సూర్య మోహన్ రెడ్డి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలోని సీమ నరసింహులు నూతన గృహప్రవేశ పూజా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి. మరికల్ మండల అధ్యక్షులు బెలగొండి వీరన్న.పట్టణ అధ్యక్షులు హరీష్.ఓ బి సి సెల్ జిల్లా అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య.మండల ఓ బి సి సెల్ అధ్యక్షులు పి సత్యన్న. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్ రాములు.పోలేమోని రామకృష్ణ. టైసన్ రాఘవేంద్ర. బొంత రాజు.పేరి రామకృష్ణారెడ్డి, జి మల్లేష్. పాల్గొన్నారు.

## విలేఖరి కుటుంబాన్ని ఓదార్చిన బిఆర్ఎస్ నాయకులు నాగం శశిధర్ రెడ్డి



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్న్యూస్:** విలేకరి ఎస్ఎస్ బాబు కుమారుడు యోగి వర్మ 27 ఆటాడుతూ హఠాత్తుగా మరణించారు. అంత్యక్రియలు ముగించుకొని నాగర్ కర్నూల్ కు చేరుకున్నారని తెలిసిన బిఆర్ఎస్ నాయకులు నాగం శశిధర్ రెడ్డి సోమవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. మీ కుటుంబానికి జరిగిన నష్టం ఎవరూ తీర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మనసు నిబ్బరం చేసుకొని భవిష్యత్తు కర్తవ్యాన్ని నిర్వర్తించే మనోధైర్యం తెచ్చుకోవాలని సూచించారు.నాగం శశిధర్ రెడ్డి తో పాటు నాయకులు అర్థం రవి,తిమ్మాజీపేట పాండు, కౌన్సిలర్ నరేందర్, ఐతోలు లక్ష్మయ్య, భీముడు, శ్రీపురం సత్యం. జర్నలిస్టులు హకీం కిషోర్, కంచర్ల శ్యామ్, గొడుగు సహదేవుడు మరియు కొంతమంది కార్యకర్తలు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన మాజీ సర్పంచ్ ను పరామర్శించి న ఎమ్మెల్యే



**నాగర్కర్నూల్, మేజర్న్యూస్:** తెలకపల్లి మండలం గౌతంపల్లి మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి ని జిల్లా కేంద్రంలో నీ ప్రభుత్వ వైద్య శాలలో చికిత్స పొందుతున్నట్లు తెలియడం తో సోమవారం స్థానిక ఎమ్మెల్యే %ణతీ%. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పరామర్శించారు. ఆదివారం మధ్యాహ్నం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ ఎక్స్ రోడ్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో యాదవ్ రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే %ణతీ%. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి జిల్లా జనరల్ ఆసుపత్రికి చికిత్స పొందుతున్న తెలుసుకుని యాదవ్ రెడ్డిని పరామర్శించారు. అనంతరం అతని ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. యాదవ రెడ్డికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు.

## మాజీ సర్పంచ్ తల్లికి నివాళి అర్పించిన ఎమ్మెల్యే జీఎంఆర్



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల పరిధిలోని గుడిబండ మాజీ సర్పంచ్ రాచూరి రంగారెడ్డి తల్లి సోమవారం మృతి చెందడంతో దేవరకద్ర శాసనసభ్యుడు జి. మధుసూదన్ రెడ్డి గుడిబండలో ఆమె మృతదేహానికి నివాళి అర్పించి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో డీసీసీ కార్యదర్శి లక్ష్మీనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండా జగదీష్ డీసీసీ కార్యదర్శి విజయ్ మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శకుంతల, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దశరథ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## యువతి అదృశ్యం



**నవాబుపేట్ మేజర్న్యూస్:** యువతి అదృశ్యమైన సంఘటన మండల పరిధిలోని తిమ్మాయపల్లిలో చోటుచేసుకుంది. ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం తిమ్మాయపల్లి గ్రామానికి చెందిన పొట్టయ్యగారి లావణ్య(19)డిగ్రీ విద్యార్థిని ఈనెల 29వ,తేదీ నుండి కనిపించడం లేదని,చుట్టుపక్కల వారిని అడిగిన ఆచూకీ దొరకలేదని,అదే గ్రామానికి చెందిన ఎల్గరి నరేష్ పైన అనుమానం ఉందని లావణ్య తల్లి మంగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## అగ్నివీర్ ఆర్మీ లో సెలెక్ట్ అయిన అభ్యర్థికి సన్మానం

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ముస్తాపేట్ గ్రామం నుండి అగ్నివీర్ ఆర్మీ లో ఉద్యోగం సాధించిన శుభ సందర్భంగా కొత్తింటి కృష్ణకుమార్ గౌడ్ ని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మరియు గ్రామ పెద్దలు అందరూ కలిసి తల్లిదండ్రుల సమక్షంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొనడం జరిగింది.

## సూర్య పల్లి మస్తాన్‌ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు



**అచ్చంపేట మేజర్ న్యూస్:** అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జక్క బాలకృష్ణ ఆధ్వర్యంలో అచ్చంపే ట సివిల్ కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షు లుగా ఎన్నికైన సూర్య పల్లి మస్తాన్ సార్ (ప్రముఖ న్యాయవాది, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ) ఎన్నికైన సందర్భంగా సోమవారం అంబేద్కర్ సంఘాల దళిత సంఘాల,ఉద్యోగ సంఘాల, బేడ బుడగ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన సూర్య పల్లి మస్తాన్ (ప్రముఖ న్యాయవాది) మాట్లాడుతూఈ పదవి రావడానికిసహకరించిన సమాజంలోని అందరికీ, అన్ని సంఘాల వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.న్యాయ సేవలు సామాన్య ప్రజలకు అందుబాటులోకి తెస్తానని, కోర్టు ఆవరణను సుందరీకరణ చేస్తానని, న్యాయం సామాన్యునికి న్యాయం అందరికి అందుబాటులోకి తెచ్చి విధంగా కృషి చేస్తానని, సేవలు క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్తానని, న్యాయవాదిగా క్రమశిక్షణతో, అంకిత భావంతో పనిచేస్తానని అన్నారు. ఈ పదవి నా బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రాజు. రవీందర్. విజయ్. అరవింద్. నవీన్. సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అన్నాసాగర్ గ్రామ పంచాయతీకి శవపేటి వితరణ



**దామారగిద్ద మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అన్నాసాగర్ గ్రామ పంచాయతీకి అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ హెడ్మాస్టర్ కీ"శే"కొత్తింటి వీరప్ప లక్ష్మమ్మ వారి జ్ఞాపకార్థంగా శవపేటిక దాతలైనటువంటి కొడుకు కోడలు కొత్తింటి సరోజ ( హెల్త్ డిపార్ట్మెంట్) మధుకర్ ( ఎక్సైజ్ డిపార్ట్మెంట్) సోమవారం రోజు శవపేటికను గ్రామ పెద్దలతో కలిసి గ్రామపంచాయతీకి వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇట్టి అవకాశాన్ని గ్రామంలోని ప్రతి నిరుపేద కుటుంబాలు ఉపయోగించుకోవాలని అన్నారు. అత్యవసర పరిస్థితిలో చుట్టుపక్కల గ్రామాల వారు కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అందుకు గ్రామ ప్రజలు వారిని అభినందిస్తూ ధన్యవాదాలు తెలియజేశారు. ఆలాగే గ్రామంలో గ్రామ అభివృద్ధి కోసం దాతలు ముందుకురావాలని , ప్రతిదీ ప్రభుత్వమే కాకుండా ప్రజలు కొంతమేరకు సహాయసహకారాలు అందించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబలి కేంద్రం ప్రారంభించిన నారాయణపేట డిసిసి అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి




**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం తీలేరు గ్రామ స్టేజి దగ్గర కీర్తిశేషులు మాజీ సర్పంచ్ వెంక రెడ్డి వనజమ మాజీ అమరచింత ఎమ్మెల్యే డిసిసిబి చైర్మన్ వీరారెడ్డి జ్ఞాపకార్థంగా ఈ అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన నారాయణపేట డిసిసి అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి. గత 44 సంవత్సరాల నుండి నిరంతరంగా ప్రజల ఆరోగ్యం కోసమే అంబలి కేంద్రాన్ని ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేవంతమ్మ. కాటం ప్రదీప్ కుమార్ గౌడ్.జిల్లా ఓబీసీ అధ్యక్షుడు గొల్ల కృష్ణయ్య. బొంత రాజు.గ్రామ మాజీ ఎంపీటీసీలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో రెండు దుకాణాలు దగ్ధం

## - భారీగా ఆస్తి నష్టం - బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీలో పండుగ వేళ విషాదం చోటుచేసుకుంది. షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు వ్యాపించి రెండు దుకాణాలు దగ్ధమయ్యాయి. వివరాల్లోకి వెళ్తే పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీలో అప్నా బజార్, రెండు దుకాణాల్లో ఇరువురు అన్నదమ్ములు మారం రాఘవేందర్ గానుగ నూనె మిషన్, కిరాణా సామాగ్రి, మరొకరు మారం రాకేష్ కుమార్ కంప్యూటర్ సేల్స్, సర్వీస్ వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. సోమవారం తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో క్రింద గానుగ నూనె దుకాణంలో షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి పైన ఉన్న కంప్యూటర్ దుకాణం వరకు వ్యాపించాయి. తీవ్ర స్థాయిలో మంటలు వ్యాపించడంతో గమనించిన కుటుంబ సభ్యులు ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించారు. హుటా హుడిన ఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది దాదాపు గంట పాటు శ్రమించి మంటలు ఆర్పి వేశారు. అప్పటికే రెండు దుకాణాలలో ఉన్న సామాగ్రి పూర్తిగా మంటల్లో కాలిపోవడం జరిగింది. ఈ ప్రమాదంలో దాదాపు రూ. 25 లక్షలకు పైగా ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే నారాయణరెడ్డి ఘటన స్థలానికి చేరుకొని దుకాణాలు పరిశీలించి షార్ట్ సర్క్యూట్ గల కారణాలను తెలుసుకున్నారు, బాధితులతో మాట్లాడి మనోధైర్యం కల్పించారు. ప్రభుత్వ ద్వారా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు, దుకాణాలపై జీవనం సాగిస్తున్న ఇరు కుటుంబ సభ్యులు భాగోద్వేగానికి గురయ్యారు, ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని వేడుకున్నారు. ఎమ్మెల్యే వెంట పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, నాయకులు ఆనంద్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# బీసీ ప్రధానిగా బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి

## - కేంద్రం బీసీల వైపా... అగ్రవర్ణాల వైపో తేల్చుకోవాలి - ఢిల్లీలో రాచాల డిమాండ్

## - మాటిమాటికి బీసీ ఎజెండా అనడం కాదు..42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపండి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** సమయం వచ్చినప్పుడల్లా ప్రధాని మోదీ తాను బీసీ అని చెప్పుకోవడం కాదు... బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తెలంగాణ అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని పార్లమెంటులో వెంటనే ఆమోదించాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఢిల్లీ జంతర్ మంతర్లో ఏప్రిల్ 2 న బీసీ సంఘాల ఆధ్వర్యంలో జరగబోయే బీసీల మహాధర్నా కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను బీసీ సంఘాల నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ రాహుల్ గాంధీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో తీర్మానం కూడా చేసిందన్నారు.బీసీల ఆకాంక్షల పట్ల కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని, బీసీలకు భరోసా కల్పించిన రాహుల్ గాంధీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి బీసీ సమాజం తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కేంద్రం బీసీల వైపా.. లేదా అగ్రవర్ణాల వైపా తేల్చుకోవాలని, పేద ప్రజల వైపు ఉంటారో... పెట్టుబడిదారుల వైపు ఉంటారో నిర్ణయించుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. మాటిమాటికి బీసీ ఎజెండా అనడం కాదు.. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపాలని అని డిమాండ్ చేశారు.తెలంగాణ మాదిరిగానే అన్ని రాష్ట్రాల్లో కులగణన చేయాలని, మెజారిటీగా ఉన్న బీసీల కోసం కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఓట్ల కోసం బీసీ ఎజెండా కాకుండా బీసీల రాజ్యాధికారం కోసం విధానం ప్రకటించాలన్నారు. బుధవారం జరగబోయే మహాధర్నాకు వచ్చే వారికి ప్రత్యేక రైలు సదుపాయం, భోజనం, వసతి సౌకర్యం కల్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్, జాతీయ ఓబీసీ మేధావుల ఫోరం అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ, జైగౌడ ఉద్యమం జాతీయ అధ్యక్షులు వట్టికూటి రామారావు గౌడ్, ఓబీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు కిరణ్ కుమార్, పరికిపండ్ల అశోక్, బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు బడేసాబ్, చింతపల్లి సతీష్, వివి గౌడ్, అంజన్న యాదవ్, దేవర శివ, రాఘవేందర్, బిక్షపతి, రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శివ కాల భైరవ ఆధ్యాత్మిక పాట పోస్టర్‌ను ఆవిష్కరించిన రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** కె.నాగరాణి రచన, దర్శకత్వంలో త్వరలో యూట్యూబ్ ద్వారా తెరకెక్కనున్న శివ కాల భైరవ ఆధ్యాత్మిక పాటకు సంబంధించిన పోస్టర్ ను భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి సోమవారం నారాయణపేటలో ఆవిష్కరించారు. రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కే.నాగరాణి ఆధ్వర్యంలో శివ కాల భైరవ ఆధ్యాత్మిక పాటను ఇటీవల నారాయణపేటలో చిత్రీకరించారని తెలిపారు. ఈ పాట ప్రజల మన్ననలు పొందడంతో పాటు పాటను రచించి దర్శకత్వం వహించిన కె.నాగరాణి బృందానికి మంచి పేరు రావాలని ఆకాంక్షించారు. నారాయణపేటలో ఉన్న కళాకారుల్లో దాగి ఉన్న ప్రతిభా పాటవాలను వెలికి తీసేందుకు తమవంతు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పోస్టర్ ఆవిష్కరణలో ఫౌండేషన్ సభ్యులు పోలీస్ పటేల్ మధుసూదన్ రెడ్డి, శివరాజ్, రుద్రారెడ్డి, ఎం.సంతోష్, హనుమంతు, నరసింహనాయుడు, వై.సంతోష్, వెంకటప్ప, శివ కాల భైరవ పాట బృందం పాల్గొన్నారు.

## క్రీడల్లో యువత రాణించాలి : సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి



**లింగాల, మేజర్ న్యూస్:** గ్రామీణ స్థాయిలో యువత క్రీడలో రాణించి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని సింగిల్ విండో అధ్యక్షులు హన్మంత్ రెడ్డి అన్నారు. ఉగాది వేడుకల్లో భాగంగా టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామస్థాయి క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు.విజేతగా నిలిచిన మహి - రాట్ జట్టుకు 8 వేల రూపాయల నగదు దాత అంబటిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు జంబుల హన్మంత్ రెడ్డి అందజేశారు.ద్వితీయ బహుమతి జట్టు క్రికెట్ లవర్స్ కు దాత రూపాయలు అతినారపు బాబు 5వేల అందించారు.టోర్నమెంట్ కు సహకరించిన దాతలు సింగల్ విండో డైరెక్టర్ రాజు,ఎండి మన్సూర్ , చింతకింది భూపాల్, తిప్పరాజు మల్లేష్, సదర్ల విష్ణు లకు నిర్వహకులు రవీందర్, మహేష్ ధన్యవాదాలు తెలిపారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
1 ఏప్రిల్ 2025

## వృషభరాజుల విజేతలు



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల మండలం జంగంపల్లి గ్రామంలో వృషభ రాజుల ప్రదర్శన నిర్వాహకులు శ్రీనివాస్ యాదవ్ గద్వాల మండలం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వెంకట్ రాములు నరేందర్ పరశురాముడు ఘనంగా నిర్వహించారు. వృషభరాజలలో మొదటి బహుమతి పూడూరు కందిరీగల పరిసరాముడు విజేతలకు 5 వేల నగదు, ద్వితీయ బహుమతి పూడూరు తెలుగు శివరాజ్ 3 వేల నగదు తృతీయ బహుమతి జంగంపల్లి పరిషరాముడు విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ కట్టడానికి అవకాశం కల్పించాలి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలో ప్రజలకు సరైన ప్రచారం లేని కారణంగా రాష్ట్రంలో 1000 రూపాయల ఫీజు కట్టిన అనేక వేలమంది లార్డ్ ఓనర్లు ఎల్ ఆర్ ఎస్ కట్టలేకపోయారు. అంతేకాకుండా వెయ్యి రూపాయలు కట్టని వారికి కూడా అవకాశం కల్పించి ఎల్ ఆర్ ఎస్ కట్టడానికి అవకాశం ఇవ్వాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లేఔట్ లో అమ్మని ప్లాట్ల విషయంలో కూడా పదివేల రూపాయలు కట్టిన వారికి కట్టని లేఔట్ ఓనర్లకు కూడా ప్లాట్లు అమ్ముకునే అవకాశం ఇవ్వాలి. అంతేకాకుండా ఈనాటి చివరి డేట్ వరకు ఎల్ ఆర్ ఎస్ కట్టుకొని వారి గురించి ఈ చివరి తేదీని గడువును మరో రెండు నెలలు పొడిగించాలని డిమాండ్ చేస్తున్నాం.

## నేటి నుంచి వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** కొలిచిన వారికి కొంగు బంగారమై బాసిల్లుతున్నారు. పట్టణ కేంద్రంలో వెలిసిన శ్రీ వీరభద్ర స్వామి. నేటి నుంచి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.మూడు రోజులపాటు జరిగే బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు సాయంత్రం 6 గంటలకు ప్రభోత్సవం రాత్రి 12 గంటలకు నంది కోళ్ల సేవ భజన కార్యక్రమం ఉంటుందని ఈనెల 2న బుధవారము విశ్వవసు నామ సంవత్సర చైత్ర శుద్ధ పంచమి రోజు ఉదయం 5 గంటలకు అగ్ని గుండము ప్రభు గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించి.మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం.సాయంత్రం 6 గంటలకు రథోత్సవం ఉంటుందని.ఈ నెల 3న గురువారం సాయంత్రం పల్లకి సేవ భజన కోలాటం వంటి అనేక కార్యక్రమాలు ఉంటాయని గుంతలి శివకుమార్ మేస్త్రి తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలను వివిధ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని గుంతలి శివకుమార్ తెలిపారు.

## మిడ్జిల్‌లో ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

### - ఈద్గాల దగ్గర ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన అధికార, అకిలపక్ష నాయకులు



**మిడ్జిల్ మేజర్ న్యూస్:** మిడ్జిల్ మండల వ్యాప్తంగా, వివిధ గ్రామాలలో ఉన్న, ముస్లిం సోద రులు సోమవారం ఘనంగా రంజాన్ పండగ వేడుకలు నిర్వహించుకున్నారు. ముస్లిం సోదరులు నూతన దుస్తులు ధరించి చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ఈద్గాలు,మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు .ఒకరికి ఒకరు ఆనందంతో పరస్పరం ఆలింగనం చేసుకుని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామాల్లో ఉండే దర్గాల దగ్గర ఫాతేహాలు ఇచ్చి పూల చదర్లు కప్పారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యుల సమాధుల వద్దకు వెళ్లి ప్రార్థనలు నిర్వహించి నివాళులు అర్పించారు. పార్టీలకతీతంగా ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొని పండుగ వాతావరణంలో హిందూ, ముస్లిం భాయ్ భాయ్ అంటూ అల్లాయ్ బలై చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ బందోబస్తు ఎస్సై శివ నాగేశ్వరరావు నాయుడు ఆధ్వర్యంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూసుకున్నారు.

## నూతన సంవత్సరం మనందరికీ విజయాలను అందించాలి : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది మనందరికి విజయాలను కీర్తిని అందించాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని కోడూరు గ్రామంలో వర్ధరాజులు బండ్లు తిరిగే వేడుకకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అంతకుముందు కోడూరు ఆంజనేయ స్వామి దేవాలయ అర్చకులు ఎమ్మెల్యే కి పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో కొలువైన ఆంజనేయ స్వామి వారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం ఆవరణలో వర్ధరాజులు వారి బండ్లు తిరిగే వేడుకను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఉగాది పండుగ మంచి శుభాలను అష్ట ఐశ్వర్యాలను ప్రసాదించాలని మనసారా కోరుకుంటున్నానని అన్నారు, రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని తెలిసిన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని అందుకే రైతులకు రుణమాఫీ చేసి వారిని రుణ విముక్తి చేశామని ఆయన గుర్తు చేశారు. రైతులు పండించే పంటలు మంచి రాబడి ఇవ్వాలని, సకాలంలో మంచి వర్షాలు కురిసి రైతుకు ప్రకృతి సహకరించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం అర్చకులు ఎమ్మెల్యే కి వేద ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహ రెడ్డి, రామచంద్రయ్య, ధర్మాపూర్ నరసింహ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, మాజీ మండల్ యూత్ ప్రెసిడెంట్ రవీందర్ ముదిరాజ్ ,మండల్ యూత్ ప్రెసిడెంట్ ప్రసాద్ ముదిరాజ్, మన్యంకొండ డైరెక్టర్ ఆంజనేయులు, తెలుగు గూడెం ఆంజనేయులు, గ్రామ అధ్యక్షులు ఆంజనేయులు ,కృష్ణయ్య ,లక్ష్మి నారాయణ ,రవి , గౌర్య, తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మన్‌పల్లి గ్రామంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ




**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలోని బొమ్మనపల్లి గ్రామంలో సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో డప్పులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఎస్సీ వర్గీకరణ సాధకులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సౌట కాశీం, తాలూక ఇంచార్జి సాంబశివరావు ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ 30 సంవత్సరాల సుధీర్ఘపోరాటం అనంతరం ఎస్సీ వర్గీకరణ సాధించిన ఘనత మందకృష్ణ మాదిగ కే దక్కుతుందని అన్నారు. మాదిగలు సమిష్టిగా ఉంటు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సూచించారు. ప్రతి ఒక్కరు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎస్సీ, ఎస్టీ, బీసీ,వర్గాల నాయకులు మాజీ ఎంపిపి పర్వతాలు ముదిరాజ్, మాజీ సర్పంచ్ లు బొడ్కా నాయక్, ధర్మ నాయక్, మాజీ ఎంపిటిసిలు, ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ నాయకులు, మహిళలు భారీగా పాల్గొన్నారు.

## పురాతన బావులను పునరక్షించాలి లేనిపక్షంలో ఆందోళన

### - జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరిత






**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ కు జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గం ఇంచార్జీ సరిత మున్సిపల్ మాజీ మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ తో కలిసి సరిత తిరుపతయ్య గద్వాల కొత్తబావిపై గత కొన్ని రోజుల నుండి రగడ జరుగుతున్న నేపథ్యంలో నేడు కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేసినారు. కొందరు వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ వ్యక్తులే ప్రమేయం ఉందని బయట ఊహగనాలు వస్తున్న నేపథ్యంలో మా పార్టీ అలాంటి వ్యక్తులను సపోర్ట్ చేయదని గద్వాల అభివృద్దే మా ధ్యేయం అన్నారు. కొత్తబావిని యాదవిధి పరిస్థితికి తీసుకువస్తానాని గద్వాల ప్రజలు ఎవరు కూడా అధైర్యపడవద్దని ఆమె భోరోసా ఇచ్చారు. ప్రజల సొమ్ము దుర్వినియోగం అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా కాంగ్రెస్ పార్టీలో ఉపేక్షించే ప్రసక్తి లేదన్నారు. కలెక్టర్ బి.ఎం.సంతోష్ సానుకూలంగా స్పందిస్తూ రెండు మూడు రోజుల్లో సెలవు దినాలు ముగిసిన వెంటనే పురాతన బావుల సంరక్షణ కల్పిస్తూ ప్రభుత్వ ఆస్థులను కాపాడుతామన్నారు.ఈ కార్యక్రమంలో గద్వాల పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, డిటిడిసి నర్సింహులు, అల్వాల రాజశేఖర్ రెడ్డి, భాస్కర్ యాదవ్, పాతపాలెం ఆనంద్ గౌడ్, టిఎన్ఆర్ జగదీష్, డి.ఆర్.శ్రీధర్,కోటేష్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి ,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్, దడవాయి నర్సింహులు, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, మోహన్ రావు, బి.ఆర్.ఇమ్మనేయిల్, ధరూర్ రవి, కృష్ణయ్య యాదవ్, బంగి నవీన్,గోవింద్, అయ్యప్ప,రాజు నాయకులు తదితరులు ఉన్నారు.

## పూలే విగ్రహా ఆవిష్కరణకు బీసీలంతా తరలి రావాలి



**బిజినేపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఏప్రిల్ 9న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహా ఆవిష్కరణకు ఆయా గ్రామాల నుంచి బీసీలంతా ఏకమై తరలి రావాలని బీసీ నాయకులు గంగనమోని కిరణ్ కోరారు. మండల కేంద్రంలో దళిత సంఘాల రాష్ట్ర నాయకుడు మంగి విజయ్, నాయినోళ్ళ బాల్ రాజు గౌడ్ తో కలిసి సోమవారం విగ్రహా ఆవిష్కరణ ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు. మండల బీసీ కమిటీ నాయకులు, పూలే విగ్రహా ఆవిష్కరణ కమిటి నాయకులు సమన్వయంతో మండలంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్జీ ప్రజలంతా జ్యోతిరావు పూలే విగ్రహ ఆవిష్కరణకు హాజరయ్యేలా గ్రామాల్లో ప్రచారం చేపట్టాలని సూచించారు. అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం పూలే దంపతులు తమ జీవితాలనే త్యాగం చేసిన పుణ్యదంపతులని అలాంటి మహాత్ముడు పూలే విగ్రహ ఆవిష్కరణను పండుగలా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. విగ్రహా ఆవిష్కరణకు రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులు, మేదావులు, ప్రొఫెసర్లు, రాజకీయ నాయకులు హాజరవ్వనున్నట్లు తెలిపారు వారి వెంట విగ్రహా ఆవిష్కరణ కమిటి అధ్యక్షుడు అంతటి రాజేందర్ గౌడ్, శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షుడు ఊర్కొండ రఘుబాబు, కాంగ్రెస్ మండల అధ్యకుడు మిద్దె రాములు, మత్స్యకార సహకార సంఘం మండల అధ్యకుడు తువ క్కల అల్లోజి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యకుడు భగవంత్ గౌడ్, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సత్యశీల సాగర్, డీసీసీ ఉపాధ్యకుడు బంగారి పర్వతాలు, నరేందర్ గౌడ్, బీఎస్పీ మండల అధ్యక్షుడు పానుగంటి రాంచందర్, ఎమార్పీఎస్ జిల్లా నాయకుడు దశరథం, గంగనమోని రాములు, అనిల్ గౌడ్, బీసం గోపాల్, జి.వెంకటయ్య, సట్ల కృష్ణయ్య, చిన్నయ్య, సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి

### - ఊరుకొండ పేట ఘటన అత్యంత బాధాకరం
### - బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు అందొౌజు. శ్రీనివాస చారి



**వెల్దండ మేజర్‌న్యూస్:** ఊరుకొండ మండలంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం తెల్లవారు జామున ఓ మహిళపై సామూహిక అత్యాచారం జరగడం అత్యంత బాధాకరమైన విషయం అని బిజెపి. నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ సభ్యులు అందొౌజు శ్రీనివాస్ చారి అన్నారు. నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆలయాల వద్ద కూడా మహిళల కు రక్షణ లేకుండా కరువైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనుండి పోలీసులు . ఆలయాల వద్ద. బయట సంచరిస్తున్న వారిపై గట్టి పోలీసు నిఘ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ ఘటనపై నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ ప్రత్యేక శ్రద్ధ వహించి నిందితులకు తగిన శిక్ష పడేలా చూడాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా. ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకువచ్చి ఈ ఘటనకు పాల్పడిన నిందితులకు కఠినంగా శిక్షపడేలా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అన్నాసాగర్ గ్రామ పంచాయతీకి శవపేటిక వితరణ



**దామారగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అన్నాసాగర్ గ్రామ పంచాయతీకి అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ హెడ్మాస్టర్ కీ"శే"కొత్తింటి వీరప్ప లక్ష్మమ్మ వారి జ్ఞాపకార్థంగా శవపేటిక దాతలైనటువంటి కొడుకు కోడలు కొత్తింటి సరోజ ( హెల్త్ డిపార్ట్మెంట్) మధుకర్ ( ఎక్సైజ్ డిపార్ట్మెంట్) సోమవారం రోజు శవపేటికను గ్రామ పెద్దలతో కలిసి గ్రామపంచాయతీకి వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇట్టి అవకాశాన్ని గ్రామంలోని ప్రతి నిరుపేద కుటుంబాలు ఉపయోగించుకోవాలని అన్నారు. అత్యవసర పరిస్థితిలో చుట్టుపక్కల గ్రామాల వారు కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అందుకు గ్రామ ప్రజలు వారిని అభినందిస్తూ ధన్యవాదాలు తెలియజేశారు. ఆలాగే గ్రామంలో గ్రామ అభివృద్ధి కోసం దాతలు ముందుకురావాలని, ప్రతిదీ ప్రభుత్వమే కాకుండా ప్రజలు కొంతమేరకు సహాయసహకారాలు అందించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## మిడ్జిల్ ఓడిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం హుండీ లెక్కింపు



**మిడ్జిల్ మేజర్‌న్యూస్:** మిడ్జిల్ మండల కేంద్రంలోని ఓడిక వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం ఆలయ హుండీ లెక్కింపు చేశారు. ఆరు నెలలకు సంబంధించిన హుండీ ఆదాయం 24,500 రూపాయలు వచ్చినట్లుగా ఆలయ ట్రస్ట్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపులో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యన్ .రాజేశ్వర్, బీజేవైఎం జిల్లాఅధ్యక్షుడు పల్లె తిరుపతి, విజయ్ కుమార్, ఆలయ పూజారి పాల్గొన్నారు.

## పెబ్బేరు నూతన ఎస్సైగా యుగేందర్ రెడ్డి



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ (పెబ్బేరు) :** పెబ్బేరు పట్టణానికి నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా సోమవారం యుగేందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఎస్సై యుగంధర్ రెడ్డి పెద్దమందడి మండలం లో విధులు నిర్వహిస్తూ జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశానుసారం మండల పరిధిలోని గ్రామాలలో తక్కువ కాలంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి అందరి మన్ననలు పొందడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ప్రజలు చట్టాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలను నడపడం, ఫోన్ మాట్లాడుకుంటూ వాహనాలు నడిపితే వారిపై తగిన చర్యలు తీసుకుంటానని ఆయన మండల ప్రజలను హెచ్చరించారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన మండల ప్రజలకు సూచించారు.

# ఇంటి పన్ను వసూలులో రాష్ట్రంలోనే నాలుగో స్థానం

### - 15 ఆర్థిక సంఘం నిధులకు అర్హత సాధించిన అయిజ మునిసిపాలిటీ
### - అందరూ బిల్ కలెక్టర్లు మరియు వార్డు ఆఫీసర్లకు అభినందనలు



**ఐజ మేజర్‌న్యూస్:** జోగుళ్లాంబ గద్వాల జిల్లా అయిజ పురపాలక సంఘం 2024-25 ఆర్థిక సంవత్సరం ఆస్తిపన్ను వసూలు లో రాష్ట్రంలో నాలుగో స్థానం సాధించామని మునిసిపల్ కమిషనర్ సైదులు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పురపాలక సంఘం ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు ఎన్నడు లేనంతగా ఈ సంవత్సరం ఆస్తి పన్నులు 95% శాతం వసూలు చేశామని తెలిపారు.మొత్తంగా(1.82 కోట్లు) ఒక కోటి ఎనభై రెండు లక్షల రూపాయల డిమాండ్ ఉండగా(1.62 కోట్లు) ఒక కోటి అరవై రెండు లక్షల రూపాయలు వసూలు చేయడం జరిగిందని ఇదే మన అయిజ మునిసిపాలిటీ అత్యధిక వసూళ్లు సాధించిన సంవత్సరం ఇదే అని తెలిపారు.ప్రతి సంవత్సరం పేరుకుపోయిన బకాయితో వసూళ్ల శాతంలో వెనుకబడి ఉండేవాళ్ళమని, పోయిన సంవత్సరం మరియు ఈ సంవత్సరం బకాయిదారులపై ఎక్కువ దృష్టి సారించి వసూళ్లు చేయడం జరిగిందని, అందుకే ఈ సంవత్సరం ముందంజలో ఉన్నామని తెలిపారు. దీనితో వచ్చే సంవత్సరం ఇంకా సులభంగా వసూళ్లు చేయడం సాధ్యమవుతుందని తెలిపారు. కార్యాలయంలో పనిచేసే ప్రతిఒక్క బిల్ కలెక్టర్లు వార్డు ఆఫీసర్లు ముఖ్యంగా %=×% విజయ్ మరియు %=వా% లక్ష్మన్న తమ శక్తివంచన లేకుండా వసూలు చేశారని కొనియాడారు. పన్నులు సకాలంలో చెల్లించి ఇంత శాతం వసూలుకు సహకరించిన పట్టణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ సీనియర్ అసిస్టెంట్ %=వా% లక్ష్మన్న ,%=×% విజయ్, వార్డు ఆఫీసర్లు భరత్ రామకృష్ణ బిల్ కలెక్టర్లు అజ్మీర్ ఖాజా ఆడివన్న, మహేంద్ర నాథ్, నరేష్, నాగరాజు, ఆంజనేయులు, వీరేష్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.




## జామ మసీదులో సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీలోని జామా మసీదు కమిటీ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రారంభించారు. జామా మసీదులో 6 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయుటకు పట్టణంలోని ముస్లింల కుటుంబాల దగ్గర ఆర్థిక సహాయంను జామా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో జమచేసి సీసీ కెమెరాలను తీసుకువచ్చారు. జామా మసీదు ఆవరణలో, మసీదు బయట సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. రంజాన్ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, టీపీసీసీ కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ నాగరాజు గౌడ్, సీఐ. శివకుమార్, ఎస్సై సురేష్ లు హాజరై కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ జామా మసీదులో పట్టణంలోని ముస్లింలందరూ తమ సొంత ఖర్చులతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జామా మసీదు కమిటీ అధ్యక్షుడు అయూబ్ ఖాన్, కమిటీ సభ్యులు కాజా హుస్సేన్, కాశీం, తౌఫిక్, కలాం పాషా, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, నాయకులు మహంకాల విష్ణు, తిరుమలేష్, పి. విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలను అవమానిస్తే తగిన బుద్ధి చెప్తాం



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా దగ్గర జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ని అవమానించడాన్ని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్ సోమవారం ఒక ప్రకటనలో ఖండించాడు.. ఎప్పుడు లేని విధంగా ఈద్గా దగ్గర కుర్చీలకు పేర్లు రాసి, మాజీ ఎమ్మెల్యేగా మంత్రిగా ఉన్నటువంటి శ్రీనివాస్ గౌడ్ పేరు లేకుండా అక్కడ కూర్చోవడానికి వీలు లేకుండా అక్కడ కుర్చీలను వేసి అవమానించడం బీసీలకు జరిగిన అవమానంగా భావిస్తున్నామన్నారన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అగ్రవర్ణ ప్రభుత్వంలోని నాయకులు, వాళ్ల మాటలు వినే అధికారులు ముందుకు వెళ్లాలని లేనిపక్షంలో బీసీల నుంచి తీవ్ర వ్యతిరేకతను కూడ కట్టుకోవాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వ కార్యక్రమంలో అయిన ప్రైవేటు కార్యక్రమాలలో అయిన కనీసం ప్రోటోకాల్ పాటించవలసిన అవసరం ఎంతయినా ఉంటుందని అలాంటిది బీసీలను అవమానించాలని, ఇబ్బందులు పెట్టాలని అగ్రవర్ణ నాయకులు చెబితే అగ్రవర్ణ అధికారులు వాళ్ల మాటలు విని అవమానించాలని చూస్తే బీసీ సమాజం నుంచి తీవ్ర వ్యతిరేకతను మూట కట్టుకోవడమే కాకుండా భవిష్యత్తులో తగిన మూల్యం బీసీ లనుంచి చెల్లించుకోవలసిన అవసరం వస్తుందని శ్రీనివాస్ సాగర్ హెచ్చరించారు.

## శివ కుమార్‌ను అభినంధించిన మాజీ రాష్ట్రపతి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ చేస్తున్న సేవా కార్యక్రమలకు భారత ప్రభుత్వం ప్రకటించిన నేషనల్ యూత్ అవార్డును అభినందిస్తూ సోమవారం న్యూ ఢిల్లీ లోని రాష్ట్రపతి అధికార గృహంలో మాజీ భారత దేశ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్, శివ కుమార్ ను అభినందించారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ కు పుష్పగుచ్ఛం, తిరుమల తిరుపతి స్వామి వారి విగ్రహం, ప్రసాదాలు అందించారు. అనంతరం రాష్ట్రపతి శివ కుమార్ చేస్తున్న కార్యక్రమల గురించి 30నిమిషాలకు పైగా చర్చించడం జరిగిందన్నారు. రైతుల కొసం శివ అగ్రి క్లినిక్ ద్వారా చేస్తున్న వీడియోస్, నిరుపేదలకు చేసిన మిగులు ఆహార పంపిణి,అవయవధానం వంటి విషయాలు తెలపడం జరిగింది. అనంతరం దేశంలో ఒకటే దేశం ఒకటే ఎన్నికలు పై చర్చించడం జరిగింది, రానున్న రోజుల్లో రాజకీయాల్లో, దేశ సేవలో యువత పాత్ర ఎలా ఉండాలనే విషయం చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నేషనల్ యూత్ అవార్డు గ్రహిత బిసతి భరత్,విశాలాక్షి ఫౌండేషన్ నీలయ్ అగర్వాల్ తదితరులు ఉన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింల నిరసన



**అమరచింత, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం తీసుకున్న వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా సోమవారం అమరచింత ఈద్గా ఆవరణలో ముస్లింలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రంజాన్ ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం యువకులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లే కార్డులతో ఈద్గాలోనే నిరసన చేపట్టారు . ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ముస్లిం యూత్ నాయకులు సయ్యద్ కలాంపాషా, నజీర్ లు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం వక్ఫ్ ఆస్తులను దేశంలోని అన్ని మతాల కులాలకు సమానంగా పంచాలని, ముస్లిమేతరులకు కూడా సమాన హక్కులు కల్పిస్తూ పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టింది అది సరైంది కాదని వారు ఖండించారు. భారతదేశంలో ముస్లింలు మైనారిటీలుగా కొనసాగుతున్నారు. అలాగే దారిద్ర్యరేఖకు దిగువన వారి జీవిస్తున్నారు కావున వారి ఆస్తులపై వారికే సొంత హక్కులను కలిగించే విధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఇదివరకు ప్రవేశపెట్టిన బిల్లును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కమిటీ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని నాగర్కర్నూల్ రోడ్డులో గల యూత్గా వద్ద సోమవారం రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షలు ముగించుకుని సోమవారం రంజాన్ జరుపుకుంటున్న ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ నేతలు ఈదుగా వద్ద ఒకరినొకరు ఆ లింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీనివాసులు. ఎక్స్ ఎంపీపీ రామనాథ. రఘురాం. ఆకుల శ్రీనివాసులు. సతీష్ వెంకటేశు మండల కాంగ్రెస్ పార్టీ నేతలు కట్ట అనంతరెడ్డి అడ్వకేట్ మస్తాన్, గోపాల్ రెడ్డి, కపిలవాయి శేఖర్, తదితరులు ఉన్నారు.



**లింగాల,మేజర్ న్యూస్:** మహమ్మదీయుల పండుగలలో అతి ముఖ్యమైన పండుగైన రంజాన్ ను ముస్లింలు సోమవారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. నెల రోజులపాటు ఉపవాస దీక్షలతో ముస్లింలు ప్రార్థన చేశారు. ఆదివారం సాయంత్రం నెలవంక కనిపించిన వెంటనే ఉపవాస దీక్షలను ముగించి మరుసటి రోజు సోమవారం భక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగను సాంప్రదాయ రీతిలో ఘనంగా జరుపుకున్నారు. లింగాల, అంబటిపల్లి తదితర గ్రామాలలో ముస్లింలు సామూహికంగా ఈద్గా వద్దకు వెళ్లి ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆలిందనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హిందువులు కూడా ఈ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

***శుభాకాంక్షలు తెలిపిన బండ్ల సాయి సాకేత్ రెడ్డి***
***మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి***



ధరూర్ మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ఈద్గా వద్ద రంజాన్ పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో గద్వాల శాసన సభ్యులు బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం బండ్ల సాయి సాకేత్ రెడ్డి మాట్లాడుతూ అల్లా దీవెనలతో అందరికీ సకల శుభాలు కలగాలని,క్రమశిక్షణ, ధార్మిక చింతన కలయికనే రంజాన్ మాసం విశిష్టత అని , మనిషిలోని చెడు భావాన్ని, అధర్మాన్ని , ద్వేషాలను రూపుమాపే గొప్ప పండగ రంజాన్ అని ఆయన తెలిపారు. అల్లా చూపిన మార్గంలో నడవాలని అల్లా చల్లని దీవెనలు మనందరిపై ఉండాలని ఆయన మనస్ఫూర్తిగా కోరారు. రంజాన్ పండగ ఎంతో పవిత్రమైన పండగ అని మతసామరస్యానికి, సహృద్భావానికి, సర్వ మానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్ పండుగ అని ఆయన తెలిపారు.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** రంజాన్ పర్వదినం సందర్భంగా అచ్చంపేట పట్టణంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మరియు వివిధ విభాగాల చైర్మన్ లు, మండల పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు అభిమానులు పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రార్థనలు ముగించుకుని వస్తున్న ముస్లిం సోదరులను ఆలింగణం చేసుకొని రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాట్లాడుతూప్రేమ, కరుణ, ఐకమత్యం సందేశాలతో సేవాతత్పరత, ఆధ్యాత్మికత వెల్లివిరిసే ఈద్ ఉల్ ఫితర్ పర్వదినం సందర్భంగా అల్లా కరుణా కటాక్షాలు అందరిపైన ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్, విజయ డైరీ చైర్మన్ నరసయ్య యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు రఘురాం మరియు యూత్ కాంగ్రెస్ తాలూకా అధ్యక్షులు క్యామ మల్లయ్య, కౌన్సిలర్ గౌరీ శంకర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మస్తాన్,దర్గా కమిటీ రఫీ, ఖాదర్, రాజగోపాల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మీరే శ్రీనివాసులు, కపిలవాయిశేఖర్ యూత్ కాంగ్రెస్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

***శుభాకాంక్షలు తెలిపిన సింగల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య***



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలోని సి ఎల్ ఆర్ రోడ్ వైపు గల ఈద్గా వద్ద సోమవారం రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షలు ముగించుకుని సోమవారం రంజాన్ జరుపుకుంటున్న ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ నేత సింగల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య ఈదుగా వద్ద ఒకరినొకరు ఆ లింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.

***రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత, మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్***





**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ధరూర్ మెట్టు గల ఈద్గా వద్ద రంజాన్ పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య. మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సరిత మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో కఠినమైన ఉపవాస దీక్షలు ముగించుకుని ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అయిన రంజాన్ పండుగను జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులందరికీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి తరపున శుభాకాంక్షలు తెలిపారు. అల్లా చూపిన మార్గంలో నడవాలని, అల్లా చల్లని దీవెనలు అందరికీ ఉండాలని సరిత ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు,మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

***శుభాకాంక్షలు తెలిపిన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ బాసు హనుమంతు నాయుడు***



గద్వాల మేజర్ న్యూస్: గద్వాల నియోజకవర్గం గద్వాల పట్టణంలోని ఈద్గా దగ్గర రంజాన్ పర్వదినం పురస్కరించుకొని ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో బాసు హనుమంతు నాయుడు పాల్గొన్నారు. అనంతరం, ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ,ఈద్ ముబారక్ అంటూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులకు (ఈద్ - ఉల్ - పితర్) రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదర సోదరీమణులంతా పండగ పర్వదిన వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని,పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని అన్నారు..అల్లా ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలంతా పాడిపంటలు, సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. గత కెసిఆర్ ప్రభుత్వంలోని ముస్లిం సోదరులకు ప్రతి గ్రామంలో షాది ఖాన్,దర్గాలకు మరియు ఈద్గా నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోనేష్, మల్దకల్ మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు డి.శేఖర్ నాయుడు,శ్రీరాములు, గంజిపేట రాజు,బీచుపల్లి,కురువ పల్లయ్య,ఎండి.మాజ్, ఆటో ముక్బాల్,ముని మౌర్య,నరసింహులు,గంగాధర్, తిమ్మప్ప, ప్రవీణ్, చిన్న, మైబు, వెంకటేష్, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు,ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

***శుభాకాంక్షలు తెలిపిన రాజ్ కుమార్ రెడ్డి***



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** రంజాన్ పర్వదినం సందర్భంగా నారాయణపేట పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పండుగలు అన్ని వర్గాల ప్రజల్లో సోదరభావాన్ని నింపుతాయని అన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం పెద్దలను శాలువలతో రాజ్ కుమార్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పోలీస్ పటేల్ సుదర్శన్ రెడ్డి, శివరాజ్, రుద్రారెడ్డి, గోపాల్, కృష్ణయాదవ్, నర్సింహనాయుడు, వై.సంతోష్, హన్మంతు, బసుదే అశోక్, మేంగ్జి నందుకుమార్, అనిల్, ఎం.సంతోష్, చామకూర నగేష్, నగరి నాగురావు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

***కోటకొండ లో ఘనంగా రంజాన్ ఈద్-ఉల్-ఫితర్***



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మండలం కోటకొండ గ్రామంలో ముస్లిం సోదరులందరూ ఈరోజు పెద్ద ఎత్తున ఘనంగా రంజాన్ ఈద్-ఉల్-ఫితర్ ను ఘనంగా జరుపుకున్నారు. కోటకొండ ముస్లిం సోదరులు అందరూ ర్యాలీ ఈద్గా దగ్గరకు వెళ్లి నమాజ్ నిర్వహించి ఒకరికి ఒకరు రంజాన్ ముబారక్ తెలుపుకున్నారు. ఈ వేడుకలో ముస్లిం మైనార్టీ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. రంజాన్ ముబారక్ తెలిపిన గ్రామ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు కోటకొండ గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర రాజకీయ అఖిలపక్ష నాయకులు ముస్లిం సోదరులకు రంజాన్ ముబారక్ తెలియజేశారు. సోదరులందరూ గ్రామపంచాయతీ కార్యాలయం సోదరులందరికీ కోటకొండ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు రంజాన్ ముబారక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లేని పార్టీ జిల్లా కార్యదర్శి బి రాము. టిఆర్ఎస్ మండల అధ్యక్షులు వి. రాములు. టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రాములు గౌడ్. మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్. సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బలరాం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్ల రాజు ప్రభంజన్ రావు . గ్రామపంచాయతీ కోఆప్షన్ నెంబర్ యాదగిరి. మాజీ వార్డు మెంబర్ శ్రీ మల్లేష్. కాశప్ప సుధాకర్ . కారు బార్ నరసింహ. వారందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

***సమతా మమతల పర్వం ఈదుల్ ఫితర్***



గుండుమాల్ మేజర్ న్యూస్: శవ్వాల్ మొదటి తేదీన జరుపుకునే పర్వదినాన్ని ఈదుల్ ఫితర్ మండల కేంద్రలోని ముస్లింలందరు కొత్తబట్టలు ధరించిన ఇంటి నుండి అల్లాహు అక్బర్ అని చదువుకుంటూ ఈద్గా వద్ద ఈదుల్ ఫితర్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ సుంకిరెడ్డి సురేష్ రెడ్డి పలువురు నాయకులు ఈద్గా మైదానం వద్ద ముస్లీం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని అన్నారు ఇట్టి పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని అన్నారు ఆయనతోపాటు. కాంగ్రెస్ మైనారిటీ నాయకులు మొహమ్మద్ జహీర్ మరియు ముస్లిం మత పెద్దలు అబ్దుల్ హమీద్, మొహమ్మద్ అఫ్జల్ అతీక్ లు తదితరుల పాల్గోన్నారు.

***బిడీసీసీ ఉపాధ్యక్షుడు జూపల్లి వెంకటయ్యా యాదవ్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముస్తఫా ముజుభాయ్***



చారకొండ: మేజర్ న్యూస్ : ముస్లింలు పవిత్రంగా జరుపుకొనే పండుగల్లో రంజాన్ పండుగ అతి పవిత్రమైందని డిసిసి ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరక్టర్ ముస్తాఫా ముజ్జాబాయి అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు నెల రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేపట్టి రంజాన్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకొంటున్నారని అన్నారు. సోమవారం మండలంలోని చారకొండ, జూపల్లి, తుర్కలపల్లి, గోకరం గ్రామాల్లో ముస్లింలు రంజాన్ (ఈద్-ఉల్-పీతర్)పండుగను ఘనంగా జరుపుకొన్నారు. ఆయా గ్రామాల్లో ఈద్దాల వద్ద ముస్లిం మత పెద్దలు రంజాన్ పర్వదినం ప్రత్యేకతను వివరించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చారకొండలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్ రామ్ గౌడ్, జూపల్లిలో డీసీసీ ఉపాధ్యక్షుడు జూపల్లి వెంకటయ్యయాదవ్ ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ శుభకాంక్షలు తెలిపారు. ముస్లింలు వృద్ధులకు పేదలకు నగదుతో పాటు వస్తువులు, దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాలేమియా బురానుద్దీన్, జహంగీర్, ఖలీల్, ఇస్మాయిల్, సలీం, అజీమ్, కమాలోద్దిన్, రియాజ్, సిరాజ్, రశీదు, రాములుయాదద్. బాల్ రాజు , మల్లికార్జున్ ,తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో సోమవారం రంజాన్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి ఈద్గాలు, మసీదులకు చేరుకొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈద్గాల వద్ద మత పెద్దలు ప్రత్యేక ప్రార్ధనలు చేయించి సందేశం ఇచ్చారు. మహమ్మద్ ప్రవక్త మార్గంలో పయనిస్తూ ఆదర్శవంతమైన జీవనానికి ప్రేరణ ఇవ్వాలని సూచించారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్, బికేఆర్ ఫౌండర్ బాలకృష్ణ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజులఆశిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు, చంద్రకాంత్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, ఎన్.బి నాయుడు తదితరులు ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

***సర్వ మతాల సారాంశం ఒక్కటే జిల్లా కాంగ్రెస్ నాయకుడు సూర్య మోహన్ రెడ్డి***



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో ఈ ప్రపంచంలో సర్వ మతాల సారాంశం ఒక్కటేనని, సర్వ ధర్మాలు జీవకోటి పరిరక్షణ కోసం తోడ్పాటును అందిస్తాయని కాంగ్రెస్ జిల్లా నాయకుడు సూర్య మోహన్ రెడ్డి అన్నారు.మరికల్ మండల కేంద్రంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని సోమవారం పెద్ద ఎత్తున ఈద్గా వద్ద ప్రార్ధనలు జరిగాయి.ముస్లింలు పెద్ద ఎత్తున ఈద్గా వద్దకు తరలివచ్చారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ అలైబలై చేసుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి ముస్లిం సోదరులకు కలిసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ అన్ని మత గ్రంథాల సారాంశం, వాటి ధర్మాలు ఒకటేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బెలగొండి ఈరన్న. పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్. పోలేమోని రామకృష్ణ. జంగిడి శ్రీనివాసులు. జంగిటి ఆంజనేయులు.టైసన్ రఘు. సత్తన్న ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

***కుల మతాలకు అతీతంగా పండుగలు జరుపుకోవాలి..***
***పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్...***



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** కుల మతాలకు అతీతంగా పండుగలను జరుపుకోవాలని ఉగాది రంజాన్ పండుగలు ఒకేరోజు రావడం హిందూ ముస్లింలకు ఎంతో సంతోషించదగ్గ విషయమని వనపర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ అన్నారు సోమవారం రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని వనపర్తి జిల్లా కేంద్రంలో గోపాల్పేట్ రోడ్ లో ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపిన వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ మైనార్టీ సోదరులు నెల రోజులుగా కఠోర దీక్షతో ఉపవాసాలు ఉండి ఈ దీక్షను పూర్తి చేసుకొని ఈరోజు రంజాన్ పండుగ జరుపుకుంటున్న మైనార్టీ సోదరులందరికీ కాంగ్రెస్ పార్టీ తరఫునుండి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తరఫునుంచి మైనార్టీ సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈరోజు ఉగాది పండుగ మరియు రంజాన్ పండుగ ఒకటే రోజు వచ్చిన సందర్భంగా ఎంతో సంతోషంగా ఉంది కులమతాలకు అతీతంగా ఈ పండగలు జరుపుకోవడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మైనార్టీ సోదరులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** ముస్లింల పవిత్ర రంజాన్ నెల రోజులుగా వారు ఉపవాసాలు ఉండి నేడు పండుగగా జరుపుకుంటున్న రంజాన్ ముస్లిం సోదరులకు మండల కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లింల పవిత్ర రంజాన్ పండగ సందర్బంగా నేడు పెబ్బేరు మున్సిపాలిటీ ప్రక్కన గల ఈద్గ(తాతయ్య దర్గా) దగ్గర ప్రార్ధన నిర్వహించిన అనంతరం, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో పవిత్ర రంజాన్ మాసం సందర్బంగా తమ కుటుంబాలు అన్ని విధాలుగా బాగుండాలని ఆశభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు వెంకట్ రాములు, మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, రంజిత్ కుమార్, రాములు యాదవ్, వినయ్, జగదీశ్వర్ రెడ్డి, సత్యనారాయణ, నరసింహ ,ఆశన్న, సునీల్ కుమార్, నరేందర్, శివ సాయి, అంజి, డైరెక్టర్ రాములు, రణధీర్ రెడ్డి,మోతి రాములు పాల్గొన్నారు.

***మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం...***
***మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు ఐ సత్య రెడ్డి...***



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** నెల రోజులపాటు ఉపవాస దీక్షల తో కఠిన నియమాలతో రంజాన్ పండుగను జరుపుకుంటున్న ముస్లిం సోదరులకు పెద్దమందడి మండల మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఐ సత్య రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. భక్తి శ్రద్దలకు త్యాగానికి రంజాన్ మాసం ప్రతీకగా నిలుస్తుందని ఆయన



అన్నారు పెద్దమందడి మండల కేంద్రంలో ఈదుగా వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సి పెంటన్న యాదవ్ గారు పెద్దమందడి మండల కేంద్రంలోని ఈద్గా వద్ద రంజాన్ పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో సి పెంటన్న యాదవ్ గారు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం పెంటన్న యాదవ్ మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో కఠినమైన ఉపవాస దీక్షలు ముగించుకొని ప్రేమ, శాంతి, హౌరా తృత్వానికి పత్రిక అయిన రంజాన్ పండుగను జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణు అందరికీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి తరపున శుభాకాంక్షలు తెలిపారు అల్లా చూపిన మార్గంలో నడవాలని చల్లా చల్లని దీవెనలు అందరికీ ఉండాలని పెంటన్న యాదవ్ గారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి సింగల్ విండో మాజీ అధ్యక్షులు ఐ సత్యారెడ్డి పెద్దమందడి మండల గ్రామ కమిటీ అధ్యక్షులు త్రినాథ్ గారు వనపర్తి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ కార్యదర్శి, మోజెర్ల మాజీ సర్పంచ్ గట్టు మన్యం పెద్దమందడి మాజీ సర్పంచ్ వెంకటస్వామి పెద్దమందడి మాజీ జెడ్పిటిసి సభ్యులు కొమ్ము వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నవాబుపేట్ మండల వ్యాప్తంగా,వివిధ గ్రామాలలో ఉన్న,ముస్లిం సోదరులు సోమవారం ఘనంగా రంజాన్ పండగ వేడుకలు నిర్వహించుకున్నారు. ముస్లిం సోదరులు నూతన దుస్తులు ధరించి చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ఈద్గాలు,మసీదుల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఒకరికి ఒకరు ఆనందంతో పరస్పరం ఆలింగనం చేసుకుని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యుల సమాధుల వద్దకు వెళ్లి ప్రార్ధనలు నిర్వహించి నివాళులు అర్పించారు.





**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండలంలోని పెద్దగూడెం, కడుకుంట్ల, చిమనగుంటపల్లి తదితర గ్రామాలలో సోమవారం ముస్లింలు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. నెల రోజులపాటు ఉపవాస దీక్షలు చేసి నెలవంక కనిపించడంతో ఈద్గాలలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ముస్లింలు తమ కుటుంబాలతోపాటు అందరు సంతోషంగా ఉండాలని దైవ ప్రార్ధనలో అల్లాను కోరారు.ఈ సందర్భంగా మత పెద్దలు మసీదులలో మహమ్మద్ ప్రవక్త తెలిపిన శాంతి సందేశాన్ని ముస్లింలకు తెలిపారు. మహమ్మద్ ప్రవక్త సూచించిన మార్గాన్ని అవలంబించాలని పెద్దలు సూచించారు. మత సామరస్యలతో రంజాన్ వేడుకలు జరుపుకోవాలని సూచించారు. అనంతరము ఒక కొకరు ఆలింగణం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పేద ముస్లింలకు దానధర్మాలు చేశారు.



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** ముస్లింలు నెల రోజుల పాటు ఉపవాస దీక్ష అనంతరం ఆదివారం సాయంత్రం చంద్రుడి దర్శనం కావడంతో జరుపుకునే పవిత్రదినం ఈద్ ఉల్ పితర్ రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని బిజినేపల్లి, పాలెం, గంగారం, మంగనూర్, ఖానాపూర్, వడ్డెమాన్, వట్టెం, గౌరారం తదితర గ్రామాల్లో రంజాన్ పర్వదినం పురస్కరించుకొని సోమవారం ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం ఒక్కరిని ఒక్కరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భం గా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగనమోని కిరణ్, పీఏసీఎస్ చైర్మన్ నాయినోళ్ళ బాల్ రాజు గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మంగి విజయ్, చీర్జం బాలస్వామి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, డీసీసీ ఉపాధ్యకుడు బంగారి పర్వతాలు, ముక్తార్, పాలెం మాజీ సర్పంచ్ నాగరాజు, ఉపసర్పంచ్ చికొండ్ర రాములు, జయకృష్ణలు ముస్లిం సోదరులను ఈద్గా వద్ద కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



**కోయిలకొండ మెజర్ న్యూస్:** మండలంలో ఉన్న ముస్లిం సోదరులందరూ పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఒకరికి ఒకరు పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అదేవిధంగా మండల నాయకులు ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు గౌస్, ముస్లిం పెద్దలు యాయ్యాఖాన్,ఖాజా నవాజ్ ,ప్రజా ప్రతినిధులు కృష్ణయ్య ,వై .విద్యాసాగర్ గౌడ్ ,మాజీ ఎంపిటిసి రోజా జగన్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు విక్రమ్ గౌడ్ , పి. శేఖర్,నాగరాజు,రామస్వామి,మనోజ్, దస్తూ , నా జిం, రహిమాన్, తదితరులు పాల్గొన్నారు.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణం, మండల పరిధిలోని ముస్లిం సోదరులు సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా రంజాన్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి , పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, స్థానిక నాయకులతో కలిసి ఈద్గా వద్దకు వెళ్లి ముస్లిం సోదరులను అలింగం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం మైనార్టీ సోదరులు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లౌకిక వాదానికి, మతసామరస్యానికి రంజాన్ ప్రతికగా నిలుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు, పండగలు ప్రశాంతత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డి, నాయకులు మిరియాల శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సంజీవ్ కుమార్ యాదవ్, చంద్రకాంత్ రెడ్డి, గోరటి శ్రీను, సంతు యాదవ్, నాని యాదవ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, తదితరులు తదితరులు ఉన్నారు.

## పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పేదల కడుపు నింపేందుకే రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని 15 వ వార్డు రేషన్ షాపు లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్ తో కలిసి సన్న బియ్యం పథకం ప్రారంభించారు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు, రాష్ట్రంలో అర్హులైన రేషన్ కార్డు లబ్ధిదారుల ందరికీ 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఏప్రిల్ ఒకటి నుండి ప్రతి రేషన్ షాపులో సన్న బియ్యం అందుబాటులో ఉంటాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు, కార్యక్రమంలో నాయకులు ఆనంద్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, సంజీవ్ కుమార్ యాదవ్, జిల్లెల్ల రాములు, చంద్రకాంత్ రెడ్డి, శేఖర్, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

## పూలే - అంబేద్కర్ జాతర పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ఈనెల 27 న మహబూబ్ నగర్ పట్టణం లోని ఎంబిసి మైదానంలో నిర్వహించనున్న పూలే - అంబేద్కర్ జాతర పోస్టర్‌ను స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. పట్టణం లోని అంబేద్కర్ కళాభవన్ లో పూలే - అంబేద్కర్ జాతర పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పూలె- అంబేద్కర్ జాతర పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పూలే - అంబేద్కర్ జాతర విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బోయపల్లి నర్సింహులు, వేంకట స్వామి, సామెల్, సిరసనోళ్ళ బాలరాజు, గువ్వ లక్ష్మణ్, యాదగిరి నాయక్, జంగయ్య, మాసయ్య, ఆది విష్ణు, విద్యావతి, బాబమ్మ, నర్సింహులు, ఆంజనేయులు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** రంజాన్ పండుగ సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణంలోని మార్కెట్ యార్డ్ సమీపంలో ఉన్న ఈద్గా మైదానం వద్ద ముస్లిం సోదరులకు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని ఈద్గా మైదానం వద్దకు చేరుకొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ తో పాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గంలో భక్తుల శ్రద్ధలతో రంజాన్ ఉపవాస దీక్షలు ముగించుకుని నేడు సోమవారం రంజాన్ పర్వదినాన్ని జరుపుకుంటున్న నియోజకవర్గ ముస్లిం సోదరులకు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ నా ఆరోగ్యం గురించి అచ్చంపేట నియోజకవర్గంలో ముస్లిం సోదరులు ఈద్గాలలో మజీద్ లలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగిందని ఎంతోమంది కార్యకర్తలు ప్రజలు ఆలయాల్లో మసీదుల్లో తన ఆరోగ్యం గురించి భగవంతుని ప్రార్థించడం జరిగిందని, అందరి దయవల్ల ఆరోగ్యంతో కోలు కుంటున్నాట్లు తెలిపారు.

## సోదర భావంతో కలిసిమెలిసి ముందుకు సాగాలి ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి





**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** ఇస్లాం మతానికి మూల స్తంభాలైన ఈమాన్ నమాజ్ రోజా జకాత్ హజ్ సూత్రాలను పాటిస్తూ ముస్లింలు సోదర భావంతో ముందుకు సాగుతూ పండగలను జరుపుకోవడం హర్షనీయమని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డులో గల ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్ రెడ్డి గారు ,ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సూత్రాలను పాటించడం ముస్లింలు గొప్ప అవకాశం గా భావిస్తారని అన్నారు. ప్రతి మతంలో ఆచార వ్యవహారాలను తెలిపే విధంగా మూల గ్రంథాలు ఉంటాయని వాటిని పాటిస్తూ శాంతి స్నేహం సహాయం అందించడమే లక్ష్యంగా ఈ ప్రాంతంలో హిందువులు ముస్లింలు క్రిస్టియన్లు పనిచేస్తున్నారని వారందరి సమస్యలను పరిష్కరించడమే తమ లక్ష్యం అన్నారు. ఖురాన్ లో పొందుపరిచిన నియమాల ప్రకారం రంజాన్ మాసమంత సూర్యోదయం నుండి సూర్యాస్తమం వరకు కఠిన ఉపవాసం ఉంటూ రంజాన్ రోజు దీక్షలను విరమిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేయడం గొప్ప వరమన్నారు ప్రతి ఒక్కరూ బలహీనతలు వ్యసనాలను జయించి మత గురువుల ప్రబోధాలను ఆచరిస్తూ ముందుకు సాగడం అలవర్చుకోవాలన్నారు అనంతరం ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అన్ని మతాలలో ఉండే సేవ దానధర్మాల గుణం అలవర్చుకొని ముందుకు సాగాలని ప్రభుత్వం కూడా సేవా కార్యక్రమాలకు మద్దతుగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**అమరచింత, మేజర్ న్యూస్:** పవిత్రమైన రంజాన్ పండుగను పురస్కరించుకుని అమరచింత మండలంలోని ముస్లిములు సోమవారం ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి వేడుకలను జరుపుకున్నారు. నెలరోజులపాటు ఉపవాస దీక్షలతో ఉండి కఠోర నియమ నిష్ఠలతో ఉపవాస దీక్షలు చేస్తూ ముస్లింలు రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిలందరూ కొత్త దుస్తులను ధరించి చిన్న పెద్ద తేడా లేకుండా వేడుకలను ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. అమరచింత పట్టణంలోని ఈద్గా దగ్గర ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం పలు రాజకీయ పార్టీలు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి , టిపిసిసి కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజుగౌడ్ లు హాజరై ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా బీఆర్ఎస్ నాయకులు హెచ్. బి. రాజేందర్ సింగ్, నరసింహులు గౌడ్, బాలరాజు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి





**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో సమీపంలో ఈద్గా వద్ద రంజాన్ పండుగ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదినం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే రంజాన్ పండుగ సందర్భంగా మైనార్టీ సోదరులు, కార్యకర్తల ఇంటికి వెళ్లి తేనెటీ విందులో స్వీకరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసం నెల రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలకు నిర్వహించి నేటి తో ముగిసిన సందర్భంలో రంజాన్ పండుగ వేడుక అని అన్నారు. చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని, జీవిత పరమాత్మ గ్రహించేందుకు, వ్యక్తిగత క్రమశిక్షణ పెంపొందించేందుకు, సహాయ పడతాయని రూపుమాపే గొప్ప పండుగ ల్లో ఈ పవిత్ర మాసం దీక్షలు, ప్రేమ, దయ సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని తెలిపారు. ఈ ఏడాది సకాలంలో వర్షాలు పుష్కలంగా కురిసి పంటలు బాగా పండాలని, మంచి గిట్టుబాటు ధరలు రావాలి అన్ని వర్గాల ప్రజలు వ్యాపార సంస్థలు దినదిన అభివృద్ధి చెందాలి ప్రజలందరికీ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా ఆ అల్లా ను కోరుకున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి గద్వాల ప్రాంతం కూడా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అల్లా దయ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు , మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆయా గ్రామాలలో సోమవారం రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. నెల రోజుల పాటు ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలను చేపట్టారు.మండల కేంద్రంలో మహమ్మదీయ, అహమ్మదీయ ముస్లిం సోదరులు తమ తమ ఈద్గాల వద్దకు వెళ్లి మత పెద్దలు ఖురాన్ బోధనలను వినిపించారు.ప్రతి ఒక్కరూ అల్లా ఆదేశాల మేరకు కురాన్, గ్రంధాన్ని అనుసరించి ప్రేమ, శాంతి, సోదర భావం కలిగి ఉండాలని బోధించారు.ఆయా గ్రామాల్లోని ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం ఒకరినొకరు అలింగనం చేసుకుంటూ ఈద్-ఉల్- పీతర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు .ఆయా గ్రామాల్లో వివిధ పార్టీల నేతలు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757